తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి
మంగళవారం | 19 ఆగస్ట్ 2025
పేజీలు : 08



## అభివృద్ధి కార్యక్రమాలు చేరవేయడంలో
# సోషల్ మీడియా కీలకం

### ప్రజలకు సోషల్ మీడియా వారధి కావాలి : మంత్రి ఉత్తమ్



**కోదాడ, ఆగస్టు 18 (జనం సాక్షి):** కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలలో గత రెండున్నర ఏళ్ల నుండి జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రతి విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వారధిగా ఉంటూ తెలియపరచాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ కాశీనాథం ఫంక్షన్ హాల్ నందు జరిగిన కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ మీటింగులో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ రెండు నియోజకవర్గాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రధానంగా లిఫ్ట్ ఇరిగేషన్, ప్రభుత్వ వైద్యశాల విస్తరణ, వ్యవసాయ కళాశాల, జవహర్ నవోదయ విద్యాలయ, సంక్షేమ కార్యక్రమాలు వీటన్నింటి గురించి ప్రజలకుతెలియజేయవలసిన బాధ్యత సోషల్ మీడియా వారియర్స్ పై ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తప్పుడు ప్రచారం చేసే వారి విషయంలో జాగ్రత్తగా ఉంటూ వాటిని ఖండించి ప్రజలకు వాస్తవికమైన విషయాన్ని చేరవేయాలి. భవిష్యత్తులో సోషల్ మీడియా వారియర్స్ కు మంచి గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.



### పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలానికి ముప్పు

పరిష్కరించవలసిన బాధ్యత కేంద్రానిదే..
పరిపాలన సౌలభ్యం కోసం 5 గ్రామ పంచాయతీలు భద్రాచలంకు ఇవ్వాలి
మీడియా సమావేశంలో సీపీఐ(ఎం) రాజ్యసభ ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిటాస్

మెయిన్‌లో..

# అదనపు పనులొద్దు.. పనిభారం తగ్గించండి



### కదంతొక్కిన అంగన్‌వాడీ ఉద్యోగులు

యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ఎదుట ధర్నా
ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్

**భువనగిరి, ఆగష్టు18(జనంసాక్షి)**
అంగన్వాడీ ఉద్యోగుల అదనపు పనిభారాన్ని తగ్గించాలని, ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఉద్యోగుల పోస్టులు భర్తీ చేయాలని అంగన్‌వాడీ ఉద్యోగులు కదంతొక్కారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలివేరు రమాకుమారి అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్‌తో పాటు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చినదని , రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దాన్ని సమర్ధిస్తూ అమలు చేయడం కోసం ప్రయత్నించడం చాలా దుర్మార్గం అన్నారు. ఆరు సంవత్సరాలలోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించాలానే ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్య నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాల్లోనే



నిర్వహించాలని డిమాండ్ చేశారు. పిల్లల మానసిక శారీరక ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్న ఐసీడీసీలు ఎత్తివేసే కుట్రలో భాగంగానే అంగన్వాడీ కేంద్రాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలను వేరు చేస్తూ ప్రీ ప్రైమరీ పేరుతో ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలో నేటికి పోష్టికాహార లోపం పిల్లలో ఉన్నదని నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) తెలియజేస్తున్నదని నేటికి తెలంగాణలో 70శాతంగా రక్తహీనత ఉన్నదని ఒకవైపు రిపోర్ట్‌లు తెలియజేస్తున్నాయని వెంటనే ఐసీడీఎస్ నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలను వేరు చేసే ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఐసీడీఎస్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్ లో కొత పెడుతూ నిర్వీర్యం చేయడం కోసం కుట్ర చేస్తూనే ఉన్నదని, గతంలో కూడా అనేక ప్రయత్నాలు చేశారని విమర్శించారు. అంగన్వాడీ కేంద్రాల్లోకి వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచన చేశారు. ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలకు అనుమతి ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ కు సంబంధంలేని బిఎల్ఓ, ఇతర పనులకు రద్దు చేయాలని, రాజకీయ నాయకుల, అధికారుల వేధింపులు ఆపాలని, ఫేస్ క్యాప్చర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి సిలివేరు రమా కుమారి ,అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాళ్లు గంగుల రమ, యస్ సరిత, విజయలక్ష్మి, కల్యాణి , రమ , భూలక్ష్మి ,వినోద, సాహెదా, జంగమ్మ,, వసంత , సునీత , సునీత, ఉమ, భూలక్ష్మి, పుట్టపాక విజయలక్ష్మి , నాగమణి లతో పాటు జిల్లా వ్యాపితంగా తరలి వచ్చిన టీచర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సూర్యాపేటలో మల్లు స్వరాజ్యం విగ్రహం నెలకొల్పాలి

### తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి)**



తొలి దశ ఉద్యమంలో పోరాడిన మల్లు స్వరాజ్యం విగ్రహంను సూర్యాపేటలో నెలకొల్పాలని తెలంగాణ జాగృతి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మహావీర్ మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సూర్యాపేటలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలకు మల్లు స్వరాజ్యం పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోరాటాల గడ్డ సూర్యాపేట జిల్లా జాగృతి జిల్లా అధ్యక్షురాలుగా తనను నియమించిన సంఘ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ధన్యవాదాలు తెలిపారు. సూర్యాపేటలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం జాగృతి ముందుంటుందని తెలిపారు. రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించేలా ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని వారి కావాల్సిన సౌకర్యాలను కల్పించాలని అన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ త్వరగా అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. సూర్యాపేటలో సరైన వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. త్వరలో మండల, జిల్లాస్థాయి కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సీనియర్ రాష్ట్ర నాయకులు సయ్యద్ సలీం, సైదిరెడ్డి, ఉమారాణి, సాయి గౌడు, సంజీవ్ నాయక్, దిలీప్, ప్రజాపతి, నకిరేకల్ చిరంజీవి, అఖిల్, అభి, నరేందర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# 21న చంద్రుగొండకు సీఎం రేవంత్ రెడ్డి

- లక్ష మందితో సభ ఏర్పాట్లకు సన్నాహాలు
- రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మెయిన్‌లో..





### హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్, ఓపీ పార్కింగ్ షెడ్, దోబీఘాట్‌లకు శంకుస్థాపన చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్‌నగర్ (జనంసాక్షి) :**



# సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

- వలమల్ల ఆంజనేయులు పట్టణ కార్యదర్శి




**దేవరకొండ, ఆగష్టు 18 (దేవరకొండ):** ఆగస్టు 20నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారంలో జరగనున్న సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం పట్టణ ఏరియా శాఖ కార్యదర్శుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం నుంచి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీ లేనని,వందేళ్ల ప్రస్థానంతో ముందుకు సాగుతున్న సిపిఐని ప్రజలతో మరింత మమేకం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర మహాసభలు కొనసాగుతాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలం చెందారన్నారు.ధరలను నియంత్రించడంలో కేంద్రం ఘోరంగా విఫలమైందని,ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారే కానీ కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో అర్హుల లిస్టులో పేరు ఉన్నప్పటికీ సొంత స్థలం లేకపోవడంతో అనర్హులుగా మారుతున్న నిరుపేదలు వారికి పార్టీలకతీతంగా ప్రభుత్వమే స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని పట్టణంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో మండల కార్యవర్గ సభ్యులు జూలూరి వెంకట్రాములు, నీలా వెంకటయ్య,పట్టణ సహాయ కార్యదర్శులు, ఏరియా శాఖ కార్యదర్శులు తోటపల్లి నగేష్, జూలూరి జ్యోతిబస్, లింగంపల్లి వెంకటయ్య, అలామోని మల్లయ్య,ఏషామోని మల్లేష్ వున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, ఆగస్టు 18 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కట్టా వెంకట్ రెడ్డి, సంస్కృతి స్కూల్ కరస్పాండెంట్ శిరీష రెడ్డి దంపతుల తనయులు శ్రీయాన్స్ రెడ్డి, దేవాన్ష్ రెడ్డి ల పంచకట్టు వేడుక సోమవారం కేఎంఆర్ గార్డెన్ లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, పాఠశాల సిబ్బందిల సమక్షంలో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ పంచకట్టు వేడుకకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై చిన్నారులను ఎంతో ఆప్యాయతగా పలకరించి ఆశీర్వదించారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, ఏర్పుల గోవింద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, మాడుగుల యాదగిరి, నీలం శ్రీనివాస్ యాదవ్, గంధం సురేష్, భాగ్యమ్మ, పార్వతమ్మ, సంస్కృతి పాఠశాల ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డి, రెయిన్బో పాఠశాల కరస్పాండ్ ఆనంద్ రెడ్డి, సాయి సిద్ధార్థ పాఠశాల కస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి, నాగార్జున గ్రామర్ స్కూల్ ప్రిన్సిపల్ రాణి జాజిరెడ్డి, ఆయా పాఠశాలల సిబ్బంది, అధికారులు, పలువురు ప్రముఖులు, మీడియా మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## బైకు కారు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి



**మధిర, ఆగష్టు 18 (జనంసాక్షి):** మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామం వద్ద కారు బైక్ ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమ వారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిరి పురం గ్రామానికి చెందిన కనకపూడి నరసింహారావు (55) అనే వ్యక్తి ద్వి చక్ర వాహనంపై సిరిపురం నుండి మధిరకు వస్తుండగా మధిర వైపు నుండి వస్తున్న కారు కృష్ణాపురం గ్రామం వద్ద బైకును ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న నరసింహారావు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని పంచనామా నిర్వహించే మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నరసింహారావు అకాల మృతితో వారి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కొప్పుల రమణమ్మ గారి మృతికి సంతాపం

## మాజీ ప్రభుత్వ విప్ సునీత



**ఆత్మకూర్ఎం 18 ఆగష్టు (జనంసాక్షి):** ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి నానమ్మ కొప్పుల రమణమ్మ మృతికి సంతాపం ఆత్మకూరు ఎం మండలం సింగారం గ్రామానికి చెందిన కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి నానమ్మ కొప్పుల రమణమ్మ మృతికి సంతాపం తెలియజేస్తూ మాజీ ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి స్థానిక మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ ఆత్మకూరు మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి గడ్డం దశరథ గౌడ్, సోలిపురం అరుణ, ఉపేందర్ రెడ్డి, లగ్గాని రమేష్ గౌడ్ తిరుమల్ రెడ్డి, ప్రతికంఠం శాంతన్ రాజు చుంచు నాగరాజు గజ్జెల్లి శంకర్, ఎండి అజీముద్దీన్ గజ్జెల్లి మహేష్ ,బిఆర్ఎస్ మండల నాయకులు సింగారం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలు



**ఆత్మకూర్ ఎం 18 ఆగష్టు (జనంసాక్షి) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం గౌడ సంఘం అధ్యక్షులు పంజాలనరసయ్య గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం స్థానిక గౌడ సంఘం కార్యాలయంలో బహుజన యుద్ధవీరుడు, మొగల్ పాలకుల అరాచకాలను భూస్వాములు దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కొండ కోటనే ఏలిన ధీరుడిగా చరిత్రకెక్కిన హైందవ యోధుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది .

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**చౌటుప్పల్, ఆగష్టు 18(జనంసాక్షి):** మండలంలోని ఎస్.లింగోటం గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో నాయకులు ఎర్ర జంగయ్య గౌడ్, చెన్నగోని అంజయ్య గౌడ్, గంగాపురం గంగాధర్ గౌడ్, పల్చం దశరథ గౌడ్ ,పల్చం కాటమయ్య గౌడ్ ,రాచకొండ నరసింహ గౌడ్, బొడిగె ఆనంద్ గౌడ్, బాలగోని వెంకటేష్ గౌడ్,చేన్నగోని రామస్వామి గౌడ్, పల్చం పాపయ్యగౌడ్,బాతరాజు లింగస్వామి,బాతరాజు వెంకటేశం, గంగాపురం నరహరి గౌడ్ ,లగ్గోని ఐలయ్య గౌడ్, జనగాం శ్రీను గౌడ్ ,గంగాపురం దామోదర్,చేన్నగోని వెంకటేశం గౌడ్,బాలగోని లక్ష్మయ్య గౌడ్ ,గోపగోని వెంకటేశం గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు గుడిపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు ధర్నా

- రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేయడంలో విఫలం
- పేరుకే భూభారతి చట్టం.. పనులు మాత్రం శూన్యం..



**పి.ఏ.పల్లి/గుడిపల్లి,ఆగష్టు 18(జనంసాక్షి):** భూభారతి చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహణలో వచ్చిన దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 లోపు పూర్తి చేస్తామని చెప్పి, కాలం గడిచిపోయినా కూడా తహసిల్దార్ కార్యాల యంలో అడిగితే అధికారుల నుండి ఎలాంటి సమాధానాలు లేవని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు యేలూగురి వల్లపు రెడ్డి ఆరోపించారు. గుడిపల్లి మండల ంలో దాదాపు 487దరఖాస్తులు వచ్చిన కేవలం అందులో 40 మాత్రమే పరిష్కారా నికి దగ్గరలో ఉన్నట్టు అధికారులు సమాధానం చెబుతూ కాలం గడుపుతున్నారు అని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.గుడిపల్లి మండలానికి చెందిన రైతుల పట్ల అధికారుల నిర్లక్ష్యం ను నిరసిస్తూ రైతు ధర్నా నిర్వహణ కార్యక్రమము ఉన్న దని రైతులు అందరూ తమకు అందిన నోటీసులతో రైతు ధర్నాలో పాల్గొనాలని ఆయన రైతులను కోరారు.

## ముత్యాలమ్మకు భక్తుల పూజలు



**బూర్గంపహాడ్ ఆగష్టు 17 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల లోని సారపాక ముత్యాలమ్మపేటలో కొలువైన ముత్యా లమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించా రు. శ్రావణమాసంలో ఆదివారం కావడంతో పెద్దసంఖ్యలో భక్తులు ఆల యానికి వచ్చి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. చివరి ఆదివారం కావడంతో ముత్యాలమ్మ అమ్మవారిని భక్తులుదర్శిం చుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## క్రమశిక్షణే విద్యార్థుల విజయానికి పునాది

- ప్రిన్సిపాల్ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి



**మిర్యాలగూడ, ఆగష్టు 18 (జనంసాక్షి) :** యువతలో క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం నాయకత్వ లక్షణాలను కలిగిన పౌరులను తయారు చేయడమే ఎన్.సి.సి. ముఖ్య ఉద్దేశ్యమని, క్రమశిక్షణే విద్యార్థుల విజయానికి పునాది వంటిదని కె.ఎన్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మల్గిరెడ్డి బీమార్జున రెడ్డి అన్నారు. డిగ్రీ మొదటి సంవత్సర విద్యార్థులకు 31(టి) బెటాలియన్ అధికారి సుబేదారి మేజర్ మాధవరావు ఆధ్వర్యంలో జరిగిన నూతన ఎన్.సి.సి. ఎంపికల సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ నిత్యజీవితంలో క్రమశిక్షణతో ఉంటే తమ కలలను సాకారం చేసుకొని, జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని సూచించారు. యువతలో సైనిక శిక్షణ ద్వారా రక్షణ శాఖపై ఆసక్తి కలుగుతుందని తద్వారా దేశసేవ చేసే భాగ్యం లభిస్తుంది పేర్కొన్నారు. ఎన్.సి.సి. ద్వారా విద్యార్థులలో దేశభక్తితో పాటు నాయకత్వ లక్షణాలు కూడా అలవడతాయి కనుక విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కళాశాల సి.టి.ఓ. డా. నరేష్ పేర్కొన్నారు. బెటాలియన్ అధికారి మాధవరావు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 31(టి) బెటాలియన్ అధికారులు మల్లయ్య, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

- గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి
- దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి

**దమ్మపేట ఆగస్టు 18 (జనంసాక్షి):** దమ్మపేట మండలంలో గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ https://policeportal. tspolice. gov.in నందు ధరఖాస్తు చేసుకోవాలని,ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ,మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని,ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత,పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని,ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు తెలిపారు. గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే. ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని, సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో,శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకో వాలి. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమిం చుకోవాలి. అగ్ని ప్రమాదం సంభవించి నప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక,నీటిని అందుబాటులో ఉంచుకో వాలి. గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం,పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమ త వస్తువులను కించపరిచే విధంగా ప్రసంగాలు /పాటలు పూర్తిగా నిషేధం. మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి ,విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చిన ప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. అను మానాస్పద మైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు,వస్తువులు,వ్యక్తులు కనిపించినట్ల యితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమా చారం ఇవ్వాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతుల ను నమ్మకూడదని,ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సం బంధిత దమ్మపేట పోలీసు అధికారులను లేదా 100 నంబర్ను సం ప్రదించాలని ఈ సందర్భంగా ధమ్మపేట ఎస్ఐ సూచించారు.



## బహుజన రాజ్య స్థాపకుడు.... సర్వాయి పాపన్న గౌడ్



**తుంగతుర్తి ఆగష్టు 18 (జనంసాక్షి) :** బహుజన రాజ్య స్థాపకుడు బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపయ్య గౌడ్ అని గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు తునికి సాయిలు గౌడ్ అన్నారు సోమవారం మండల కేంద్రం లో సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహా నికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు రాచరికపు వ్యవస్థ నీడలో అగ్రకులాల ఆధిప త్యానికి వ్యతిరేకంగా జమీందారులు జాగిర్దా రుల అరాచకాలను సహించలేక కదుపు మండి కత్తి పట్టిన వీరుడు అని అన్నారు. కిలా శాపూర్ను కేంద్రంగా చేసుకొని మొగ లుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోట పై జెండా ఎగురవేసిన ధీరుడు అని అన్నా రు. సమాజంలో ఉన్న సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణ అక్షరా లతో ఎప్పటికీ నిలిచిపోతుందని అన్నారు. బహుజనుల కోసం ఆయన చేసిన కృషిని పట్టుదలను వారు పోషించిన చారిత్రక పాత్రను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ గౌడ సంకేమ సంఘం అధ్యక్షులు గుండ గాని రాములు గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పులుసు యాదగిరి గోపగాని రమేష్ దుర్గయ్య గడ్డం ఉప్పలయ్య పులుసు వెంకన్న తోట్ల సుధాకర్ గుండ గాని రాము శ్రీనివాస్ వెంకన్న, జలంధర్ . వీరమల్లు మామునూరి ఉప్పలయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మీల్స్ ఆన్ వీల్స్ ప్రారంభం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ 5 ఆధ్వర్యంలో సుధాకర్ గ్రూప్ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండీ మీలా మహదేవ్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత మీల్స్ ఆన్ వీల్స్ ను కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రేపాల మదన్ మోహన్, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కెవి.ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సల కోసం వచ్చే నిరుపేదలకు, వారి సహాయకులకు ఉచిత భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమని అన్నారు.లయన్స్ కంటి ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో కంటి జబ్బులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు లక్ష్యంగా లయన్స్ క్లబ్ లు ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ చిలుకూరి రామకృష్ణ, జిల్లా జిఎంటికో ఆర్డినేటర్ గుడిపూరి వెంకటేశ్వరరావు, జీఎల్టి కోఆర్డినేటర్ రాచర్ల కమలాకర్



లయన్స్ఐ హాస్పిటల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోస పాటి గోపాల్, ఉప్పల రాజేంద్రప్రసాద్, బండారు రాజా, రీజియన్ చైర్మన్ కొండా సంతోష్, జోన్ చైర్పర్సన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, తన్నీరు ప్రమీల ,రీజియన్ సెక్రెటరీ ఫణి కుమార్, నూకల వెంకట రెడ్డి,మర్రు హనుమంతరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు మిరియాల సుధాకర్, కార్యదర్శి గుండా లక్ష్మయ్య ,కోశాధికారి అనంతరాములు, పొనుగోటి నిర్మల, విజయచంద్రిక, శంభులింగారెడ్డి, వివిధ క్లబ్ల సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి,

## ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**చండూరు, ఆగస్టు 18 (జనంసాక్షి) :** తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీజేపీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ కొనియాడారు. సోమవారం చండూరు మున్సిపల్ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను చండూరు బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చండూరు మున్సిపల్ కేంద్రంలో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సత్యం గౌడ్ మాట్లాడుతూ సామాన్య ప్రజల పక్షాన కత్తి పట్టి చరిత్ర తిరగరాసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, 17వ శతాబ్దంలో మొఘలులు, జమీందార్ల నిరంకుశ పాలనపై సవాలు విసిరిన పాపన్న చిన్న గెరిల్లా సైన్యంతో మొదట వరంగల్ కోటను జయించారని తెలిపారు. 1708లో దుర్భేద్యమైన భువ నగిరి కోటపై దండెత్తారు. తన అసాధారణ యుద్ధ ప్రతిభతో సుబేదార్లను మట్టి కరిపించి, గోల్కొండ కోట పై జెండా ఎగరవేసి, బహుజన రాజ్యాన్ని స్థాపిం చిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు సముద్రాల వెంకన్న, సామ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, పల్లెగోని చంద్రమౌళి, తోకల రవీందర్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు మాద గోని వెంకన్న, బూతు అధ్యక్షులు బోయ పల్లికిరణ్, పాలకూరి శ్రీను పాల్గొన్నారు.



కబ్జాదారుల కబంధ హస్తాల నుండి

## ప్రభుత్వ భూమిని కాపాడాలి

– ఎమ్మార్వో ఇరిగేషన్డి ఈలకు వినతి పత్రం అందజేసిన చిలుముల కొండలు..

**మిర్యాలగూడ, ఆగస్టు 18 (జనంసాక్షి) :** మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో సర్వేనెంబర్ 60,61,లోని 3.14 గుంటలు (మల్లెతోట) ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని తెలిపారు లేఔట్ 05 మరియు 07 లోని(వాటర్ ట్యాంక్, పార్క్ ఏరియా) ప్రభుత్వ సీలింగ్ భూమిని కొందరు భూభాకాసురులు సుమారు నాలుగు ఎకరాల భూమిని కబ్జా చేసి అమాయకపు ప్రజలకు తక్కువ డబ్బులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు ఇట్టి సర్వే నెంబర్లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని గతంలో అధికారులకు ఫిర్యాదులు చేయగా నామమాత్రపు సర్వేలు చేసి అక్రమ కట్టడాలను కూల్చివేసే హద్దులు ఏర్పాటు చేసిన మరల యదేచ్చగా నిర్మాణాలు చేస్తున్నారు ప్రభుత్వం వారు పెట్టిన బోర్డును సైతం తొలగించి కబ్జాదారులు మితిమీరి పోతున్నారు అయినా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు ఇందిరమ్మ కాలనీకి ఆనుకొని వున్న సర్వే నెంబర్ 519 చిన్న చెరువు పక్కన భూ మిని , 118 లోని నిర్మాణాల వల్ల పందిళ్లపల్లి చెరువుకు సం బంధించిన తూము కాలువను సైతం ఆక్రమి ంచి వెంచర్ యొక్క ప్రహరీలు నిర్మించి విక్రయాలు చేపడుతు న్నారని ఎమ్మార్వోకి మరియు ఇరిగేషన్ డిఈ లకు సమాచార హక్కుల సాధన స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు చిలుముల కొండలు ఫిర్యాదు చేయడం జరిగింది అలాగే ఇట్టి భూ బకాసురుల నుండి అమాయక ప్రజలను కాపాడాలని కోరడం జరిగింది.



## బహుజన విప్లవకారుడు సర్వాయి పాపన్న గౌడ్



**చౌటుప్పల్, ఆగష్టు 18(జనంసాక్షి):** పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు,గొప్ప బహుజన విప్లవకారుడు సర్వాయి పాపన్న గౌడ్ అని పలువురు గౌడ సంఘం నాయకులు అన్నారు.సోమవారం ఎస్. లింగోటం గ్రామంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా సర్వాయి పాపన్నగౌడ్ భవననిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయ మని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికి ఆదర్శనీయుడని, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర జంగయ్య గౌడ్, చెన్నగోని అంజయ్య గౌడ్, గంగాపురం గంగాధర్ గౌడ్, పల్లం దశరథ గౌడ్ ,పల్లం కాటమయ్య గౌడ్ ,రాచకొండ నరసింహ గౌడ్, బొడిగె ఆనంద్ గౌడ్, బాలగోని వెంకటేష్ గౌడ్ ,చిన్న గోని రామస్వామి గౌడ్, పల్లం పాపయ్యగౌడ్, జనగాం శ్రీను గౌడ్ ,గంగాపురం దామో దర్, చెన్నగోని వెంకటేశం గౌడ్ ,బాలగోని గోపగోని వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యార్థినులకు స్ఫూర్తినిచ్చిన ఇండక్షన్ డే

• ప్రియదర్శిని మహిళల కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థినుల ఇండక్షన్ ప్రోగ్రామ్



**ఖమ్మం రూరల్, ఆగష్టు 18 (జనంసాక్షి):** స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థినుల కోసం ఇండక్షన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు.సోమవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్, అకాడమిక్ డైరెక్టర్, విభాగాధిపతులు, అధ్యాపక వర్గం హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థినుల ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మీరు అందరూ ఇంజనీరింగ్ అనే మహత్తర ప్రయాణాన్ని ఆరంభిస్తున్న సందర్భంలో విద్యార్థినులకు స్వాగతం పలికారు. ఇంజనీరింగ్ చదువు కేవలం పుస్తకాలకే పరిమితం కాదు. ఇది మీ జ్ఞానం, సృజనాత్మకత, క్రమశిక్షణ, విలువలు పెంపొందించే ఒక వేదిక అన్నారు. ఈ నాలుగేళ్లలో మీరు నేర్చుకునేది భవిష్యత్తులో మీ జీవితం తీర్చిదిద్దుతుందని, కళాశాలలో ఉన్న అధ్యాపకులు, సదుపాయాలు, పరిశోధన వాతావరణం మీ అభివృద్ధికి బలంగా నిలుస్తాయని, మీరు కష్టపడి పనిచేసి, సాంకేతికతను నేర్చుకొని, సమాజానికి ఉపయోగపడే ఇంజనీర్లుగా ఎదగాలని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య అనేది కేవలం ఒక డిగ్రీ కోసం కాదు, విజ్ఞానాన్ని ఆచరణలోకి తేవడానికి ఒక మార్గం. మీరు ఈ నాలుగేళ్లలో నేర్చుకునేది మీ జీవితానికి బలమైన పునాది అవుతుందని, మా కళాశాలలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశోధన అవకాశాలు, ప్రాజెక్ట్ వర్క్, ఇంటర్న్‌షిప్‌లు, వ్యక్తిత్వ వికాస శిక్షణలు లాంటి అనేక అవకాశాలు ఉన్నాయని , వీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని విద్యార్థినులకు విజ్ఞప్తి చేశారు, విద్యా ర్థినులు ఎల్లప్పుడూ సమయపాలన, క్రమశిక్షణ, నిజాయితీ, కష్టపడి పనిచేసే ధోరణి అలవర్చుకుంటే తప్పకుండా విజ యాన్ని సాధిస్తారని,ఈ నాలుగేళ్ల ప్రయాణంలో మా అధ్యాపక వర్గం ఎల్లప్పుడూ మీకు మార్గదర్శకులుగా ఉంటారని,మీరు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ, కొత్త సాంకేతికతలను నేర్చుకొని, సమాజానికి సేవ చేయగలిగే ఇంజనీర్లుగా ఎదగాలని, కళాశాలలో లభించే సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశోధన, ప్రాజెక్ట్ వర్క్ అవకాశాల గురించి వివరించారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని తనలోని ప్రతిభను వెలికి తీసుకొని, భవిష్యత్తు నాయకులుగా, సమాజానికి సేవ చేయగలిగిన ఇంజనీర్లుగా ఎదగాలని, విద్యార్థినులు పట్టుదలతో చదువుకోవాలని, కొత్త సాంకేతికతలను నేర్చుకొని సమా జానికి ఉపయోగపడే ఇంజనీర్లుగా తయారుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మొదటి, రెండోవ సంవత్సర విద్యార్థినులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి ఉత్సవాలు



**భువనగిరి, ఆగష్టు 18(జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి ఉత్సవాలు భువనగిరి కోట మీద ఘనంగా జరిగినాయి. సర్వాయి పాపన్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు పరిటాల రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు జరిగాయి. సుదగాని హరి శంకర్, పోతంశెట్టి వెంక టేష్, ప్రమోద్, రవి కుమార్, బర్రె జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు కమ్యూనిస్టులు ఏకం కావాలి

• వరికుప్పల వెంకన్న.... కేంద్ర కమిటీ సభ్యులు...



**తుంగతుర్తి ఆగష్టు 18 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశంలో కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావలసిన అవసరముందని ఎంసిపిఐయు కేంద్ర కమిటీ సభ్యుడు వరికుప్పల వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు . నేడు సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపణ కోసం కమ్యూనిస్టులు అందరూ ఏకం కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారుభారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎం సిపిఐ యూ కేంద్ర కమిటీ సమావేశాలు మూడు రోజులపాటు కేరళ రాష్ట్రంలోని అలువ నగరంలో కామ్రేడ్ ఎమ్ శ్రీ కుమార్ .కేరళ రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించినట్లు తెలిపారు. సమావేశాలకు ముందు ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో మరణించిన పార్టీ సీనియర్ నాయకులు .కేబి శర్మ. కేరళ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి .వి ఎస్ అచ్యుతానంద. మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించామని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను వివరిస్తూ. మోడీ ట్రంపు అవలంబిస్తున్న రైతు. కార్మిక. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకం గా దేశంలో కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావలసిన అవసరం ఉందని అన్నారు. సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహించి దేశంలో కమ్యూనిస్టుల ఐక్యత కోసం వామపక్ష పార్టీలు కలిసి పనిచేయాలని సూచించారు . ఈ సమావేశం లో కిరణ్ దీత్ సింగ్ పంజాబ్ రాష్ట్ర కార్యదర్శి. అనుభవ శాస్త్రి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి. మహేంద్ర నే రాజస్థాన్ రాష్ట్ర కార్యదర్శి. జార్జ్ తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి. కాటం నాగభూషణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, గాదగోని రవి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, తెలుగు రాష్ట్రాల కేంద్ర కమిటీ సభ్యులు, వల్లెపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్, కుంభం సుకన్య ఖాదర్ బాషా, శివయ్య, పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**కొండమల్లేపల్లి, ఆగష్టు 18 (జనంసాక్షి):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకను సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిసి ఐక్య కుల సంఘాల వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అని సబ్బండ వర్గాల ఆత్మగౌరవ స్ఫూర్తిగా నిలిచిన సర్వాయి పాపన్న వీరగాథను స్మరించుకున్నారు. నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా సబ్బండ వర్గాలను ఏకం చేసి పాపన్న పోరాడిన తీరు గొప్పదని వారి కృషిని గుర్తు చేసుకున్నారు. అనంతరం పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పందుల కోటయ్య సమక్షంలో ఆ మహావీరుడి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయిని మాధవరెడ్డి, దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, ఉట్కూరి వేమన్ రెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, కుంభం శ్రీనివాస్ గౌడ్, చెనగోని శివగౌడ్, బొడిగె సాంబశివ గౌడ్, బొడిగె శంకర్ గౌడ్, పెద్దిశెట్టి సుధాకర్, కొడిదల వెంకటయ్య, దాచేపల్లి నరేందర్, నీలం శ్రీనివాస్ యాదవ్, చెనగోని వెంకటేశ్వర్లు, గణేష్, వీరమల్ల ఎల్లయ్య, పెద్దిశెట్టి సత్యనారాయణ, మాదుగుల యాదగిరి, నూతనగంటి ఈశ్వర్, తోటపల్లి వెంకటయ్య బండి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణరంగ కార్మికులకు పెండింగ్ నిధులు విడుదల చేయాలి

• బీసీడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమన్న గౌడ్



**మునగాల, ఆగష్టు 18(జనంసాక్షి):** దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డులో పెండింగ్ క్లైములకు నిధులను విడుదల చేయాలని బీసీడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమన్న గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం మునగాల మండల ఐదవ మహాసభ సభలో బిల్డింగ్ అదర్ కాంట్రాక్షన్ వర్కర్స్ యూనియన్ (బిసిడబ్ల్యూ) జిల్లా కార్యదర్శి ఎలక సోమన్న మాట్లాడుతూ, భవనాల బహుళ అంతస్తులు నిర్మిస్తున్న తాపీ మేస్త్రీలు, మట్టి పనివారు, రాడ్ బెండింగ్, సెంట్రింగ్, కాంక్రీట్, కార్పెంటర్స్, పెయింటర్స్, టైల్స్, మార్బుల్స్, ఎలక్ట్రీషన్, హౌస్ వెల్డింగ్ మొదలగు వృత్తిలో పనిచేస్తున్న కార్మికుల పాత్ర అమోఘమైనదని, దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు కొరకు సిఐటియు సహకారంతో పోరాటాలు చేసిన ఫలితంగా 1996లో భవన నిర్మాణ కార్మిక కేంద్ర చట్టం ఏర్పడిందని, దేశవ్యాప్తంగా వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలను సాధించుకోగలిగామని అన్నారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులను ఐక్యం చేసి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ క్లైములను తక్షణమే పరిష్కరించాలని, 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు 9వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పనిముట్లు కొనుగోలుకు ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులుగా షేక్ దస్తగిరి, కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా ఎం నాగేంద్రబాబులు ఎన్నికవ్వగా, వీరితో పాటు 25 మంది సభ్యులను నూతన కమిటీగా, 9 మందిని ఆఫీస్ బేరర్ లుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, షేక్‌పాషా, ఎస్.కె సైదా, కోల ఆంజనేయులు, షేక్‌జాన్‌పాషా, ఎస్ వీరబాబు, పాల్గొన్నారు.

# ముగిసిన మండల స్థాయి టీఎల్ఎం మేళా



**చింతపల్లి, ఆగష్టు 18(జనంసాక్షి):** ప్రభుత్వ బడుల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు బోధనలో వినూత్న పద్ధతులను పాటిస్తూ పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా చూపించడం టీఎల్ఎం మేళా అని మండల విద్యాధికారి నీరుడు అంజయ్య అన్నారు.. చింతపల్లి మండలం కుర్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి టీఎల్ఎం మేళా ఘనంగా నిర్వహించారు.ఈ మేళాలో మండలానికి చెందిన 34 పాఠశాలలు తమ ప్రతిభావంతమైన బోధన సామాగ్రిని ప్రదర్శించాయి. వాటిలో 10 పాఠశాలలను ఎంపిక చేసి జిల్లా స్థాయి మేళాకు పంపించడ జరిగిందని మండల విద్యాధికారి నిరుడు అంజయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ఉండే సామర్థ్యాలను గుర్తించి సానబెట్టే ప్రతి ఈ బోధనాభ్యాసన సామగ్రి విద్యార్థిలో ఉన్న సామర్థ్యాలను వెలికితీసి ఉన్నతునిగా, స్వీయ అభ్యాసన కర్తగా రూపొందుటకు ఉపయోగ పడుతుంది.ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ కుర్మపల్లి ప్రధానోపాధ్యాయులు పద్మచారి , చింతపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రమావత్ లక్ష్మి,వీ.టి.నగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ముసిని కృష్ణమ్మ, వింజమూరు ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్ రావు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ , యుటిఎఫ్ సెక్రటరీ బి. శ్రీనివాస్, టీపియూఎస్ అధ్యక్షులుఎస్. వేణు గోపాల్,మండలంలోని ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్లు నారాయణ రెడ్డి, దేవేందర్ రెడ్డి, బాలకృష్ణా రెడ్డి, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది సిఆర్పిలులు సైదులు, భవాని పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

• పాల్వంచ సీఐ నాగరాజు



**బూర్గంపహాడ్ ఆగష్టు 18 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వాహకులు ప్రశాంతంగా జరుపుకోవాలని అశ్వారావుపేట సీఐ నాగార్జున రెడ్డి, పాల్వంచ ఇన్చార్జ్ సీఐ నాగరాజు అన్నారు. సోమవారం బూర్గంపహాడ్ పోలీసుస్టేషన్లో గణేష్ ఉత్సవకమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉత్సవకమిటీలు గణపతి విగ్రహాలను ప్రతిష్టించేందుకు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఆ9 రోజుల పాటు ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ప్రత్యేకంగా ఒకరిని ఏర్పాటు చేసి ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాలన్నారు. మండపాల వద్ద నిర్వాహకులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, లౌడ్ స్పీకర్లు పెట్టవద్దని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా నడుచుకోవాలన్నారు. గణేష్ ఉత్సవకమిటీల నిర్వాహ కులు, సభ్యులు నియమ, నిబంధనలు పాటిస్తూ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సైలు మేడా దేవ్ సంగ్లతో పాటు గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

### బిఆర్ అంబేద్కర్ చూపిన బాటలోనే

## తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం వైపు అడుగులు

- సామాజిక న్యాయం కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త బిఆర్ అంబేద్కర్
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**హుజూర్ నగర్, ఆగస్టు 18 (జనంసాక్షి):** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలోనే తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ డివిజన్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో డివిజన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం రాసిన వ్యక్తి, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త బిఆర్ అంబేద్కర్ విగ్రహం నాతో ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. విద్యుత్ శాఖ ద్వారా 24 గంటలు వ్యవసాయానికి ఉచిత కరెంట్, గృహ అవసరాలకి 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందించేందుకు టి జి ట్రాన్స్ కో, జెన్ కో, విద్యుత్ శాఖ డిస్కమ్ ఉద్యోగులు ఎంతగానో కృషి చేస్తున్నారని వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రాంక్లిన్, డి ఈ వెంకట కృష్ణయ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** యువత స్వశక్తితో ఎదగాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రైతు బజార్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సాయిరాం ట్రేడర్స్ హోల్ సేల్ కూల్ డ్రింక్స్ షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత వ్యాపార కేంద్రంగా ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సూర్యాపేటకు ప్రతిరోజు కొన్ని వేలమంది వారి అవసరాలను నిమిత్తం వస్తున్నారని తెలిపారు. నాణ్యమైన వస్తువులతో పాటు నమ్మకంగా వ్యాపారం నిర్వహించి వినియోగదారుల మన్ననలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ పల్సా ప్రియాంక రాంబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, పల్స వెంకటయ్య, జన్నపురెడ్డి శ్రవణ్ రెడ్డి, మడ్డి మహేష్ గౌడ్, వాంకుడోత్ శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### మడేలేశ్వర స్వామిని దర్శించుకున్న

## చాకలి ఐలమ్మ మనవడు మనవరాలు



**మునగాల, ఆగస్టు 18 (జనంసాక్షి):** మండల కేంద్రంలో గత మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహిస్తున్న మడేలేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం విగ్రహ ప్రతిష్టాపన అనంతరం తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల సంపత్, మనవరాలు చిట్యాల శ్వేత దర్శించుకుని మడేలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రజకులు ఐక్యతతో నూతనంగా మడేలేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించి గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తూ నేడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సీతాలమ్మ, మడేలేశ్వర స్వామి విగ్రహాల దాత రజక రత్న కందకట్ల శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు తంగెళ్ల నాగేశ్వరరావు, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం , సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరా డిన యోధుడు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.

### అక్రమ మద్యం పట్టివేత

**చౌటుప్పల్, ఆగష్టు 18(జనంసాక్షి):** చౌటుప్పల్ పట్టణంలోటీ సెంటర్‌లో అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టుకున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు కానిస్టేబుల్స్ వెంకన్న ,నరేష్‌లు రత్న నగర్‌లో సోమవారం కళ్లెం యాదయ్యటీ హోటల్ తనిఖీ చేయగా, ఓసి 180 ఎంఎల్ 4 బాటిల్స్, ఐకాన్ 180 ఎంఎల్ 4 బాటిల్స్, కేఎఫ్ ల్కెట్ బీర్ 8 బాటిట్స్ చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఉట్కూరి అశోక్ గౌడ్



**భువనగిరి, ఆగస్టు 18(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలో 'సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి సందర్భంగా అయినా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ. 'బడుగు, బలహీన వర్గాల ఆత్మ గౌరవం , సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన యోధుడు స్వర్గీయసర్దార్ సర్వాయి పాపన్న, మొట్ట మొదటి బహుజన వీరుడు, నాటి పాలకుల నిరంకుశపాలనపై యుద్ధం చేసిన యోధుడు,రాచరికపు దోపిడీని వ్యతిరేకించిన ధీశాలి పాపన్న గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్రీ దుర్గాపతి లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మాయ మాటలు చెప్తూ అందులో ముస్లింలను కలపడం బీసీలకు అన్యాయం చేయడమేనని అన్నారు, ముస్లింలేని 42శాతం ఓబీసీలకు కేటాయించే వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేసి బీసీ లకు నాయ్యం జరిగే వరకు పోరాడుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురీ అచ్చయ్య, చంద మహేందర్ గుప్తా జిల్లా ఉపాధ్యక్షులు జేనేపల్లి శ్యాంసుందర్ రెడ్డి ,పట్నం శ్రీనివాస్,సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వర రావు ,నర్ల నర్సింగ్ రావు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, పాదరాజు ఉమ శంకర్ రావు, భువనగిరి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ్మరావు, మాజీ కౌన్సిలర్ ఉదయగిరి విజయ్, భువనగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, జనగామ నర్సింహా చారి, రత్నపురం శ్రీశైలం ,పట్టణ ఉపాధ్యక్షుడు కొల్లుజు శ్రవణ్,పట్టణ కార్యదర్శి కొలిచెలిమి మల్లికార్జున్ , కనుకుంట్ల రమేష్, నాగరాజు, . నాగరాజు, గిరిధార చారి,రాజుకుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా శ్రీసీతాలమ్మ, మడేలేశ్వర,

## పోతురాజు స్వాముల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు



**మునగాల, ఆగస్టు 18 (జనంసాక్షి):** మునగాల మండల కేంద్రంలోని చెరువుగట్టునందు మునగాల గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మడేలేశ్వరస్వామి దేవాలయంనందు మూడవరోజైన సోమవారం శ్రీ సీతాలమ్మ మడేలేశ్వర పోతురాజుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ గర్భగుడిలో గ్రామ పురోహితులు వారణాసి బుచ్చిరామయ్యశాస్త్రి, వారణాసి కిషోర్ శాస్త్రిల ఆధ్వర్యంలో పలువురు పురోహితులు శ్రీ సీతాలమ్మ మడేలేశ్వర పోతురాజుల విగ్రహాలను సుముహూర్త కాలంలో, వేదమంత్రాలతో, సన్నాయి మేళతాళాల నడుమ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని రజకులు దేవాలయంనందు శ్రీ సీతాలమ్మ, మడేలేశ్వర, పోతురాజుస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సామాజిక సేవే.. లయన్స్ క్లబ్ లక్ష్యం

- లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల
- ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఎలైట్ ప్రమాణ స్వీకారోత్సవం



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సేవా కార్యక్రమాలలో లయన్స్ క్లబ్‌లు ముందుండాలని లయన్స్ క్లబ్ గవర్నర్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కెవి ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని బాలాజీ బ్యాంకెట్ హాల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఎలైట్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ సామాజిక సేవే లయ న్స్ క్లబ్ లక్ష్యం అన్నారు. అంకితభావంతో సేవా కార్యక్ర మాలను చేపట్టాలన్నారు. లయన్స్ క్లబ్ సేవలు పట్టణాలతో పాటు గ్రామాలలో విస్తరింపజేయాలని అన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా భిన్నమైన సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని సూచించారు. అంతకు ముందు లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఎలైట్ ప్రెసిడెంట్ గా వెంపటి రవి తేజ, జాయింట్ సెక్రటరీగా యామా సంతోష్, మంచాల శ్రీనివాస్, ట్రెజరర్ గా పూర్ణ శశికాంత్, ఎల్సీఐఎఫ్ గా రాజేంద్రప్రసాద్, జీఎంటీగా ఇమ్మడి శ్రీనివాస్, జీఈటీగా బెలిదే వెంకన్న, జీఎల్టీ వైస్ ప్రెసిడెంట్ గా బెలిదే అంజ య్య, నిమ్మల వెంకన్న జీఎస్టీగా అంతటి శరత్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండక్షన్ ఆఫీసర్ కొండ సంతోష్, జీఎల్టి కో-ఆర్డినేటర్ రాచర్ల కమలాకర్,జిల్లా క్యాబినెట్ సెక్రటరీ చిలుకూరి రామకృష్ణ, జిల్లా జిఎంటి కో ఆర్డినేటర్ గుడిపురి వెంకటేశ్వరరావు, జోన్ చైర్ పర్సన్ కొండపల్లి లక్ష్మారెడ్డి , తన్నీరు ప్రమీల లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, బండారు రాజా, ఉప్పల రాజేంద్రప్రసాద్, పెండెం చంద్రశేఖర్, రీజియన్ సెక్రెటరీ ఫణి కుమార్ బెజ్జం, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు మిరియాల సుధాకర్, కార్యదర్శి గుండా లక్ష్మయ్య, కోశాధికారి అనంతరావు, నూకల వెంకటరెడ్డి, యాద కిరణ్, నిర్మల, రేణుక, రాచకొండ శ్రీనివాస్, రవీందర్ రావు,రాములు, శంభు లింగారెడ్డి, వివిధ క్లబ్ ల సభ్యులు,వ్యాఖ్యాత వేణుమాధవ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ఇందిరమ్మ సొంతింటి కల



పెన్ పహాడ్ ఆగస్టు 18 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీతోనే అర్హులైన ప్రతీ పేద వారికి ఇందిరమ్మ సొంత ఇంటి కల నెరవేరుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేసి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మన ప్రియతమ నాయకులు,మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో మండలం అభివృద్ధి పథంలో నడుస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి మండలాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్రి కేశవులు,నాయకులు సందీప్ రాథోడ్, అర్రురి యలమంచి, కొక హుస్సేన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ నాయక్, లబ్దిదారులు, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



పెన్ పహాడ్ ఆగస్టు 18 (జనంసాక్షి) : రాజకీయ, ఆర్థిక,సాంఘిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతిని సోమవారం మండలంలోని ముత్యాలమ్మ చెరువు కట్ట వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కల్లు గీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మద్ది అంజిబాబు మాట్లాడుతూ 17వ శతాబ్దంలోనే బడుగుల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు పాపన్న గౌడ్ అని గ్రామాలలో పాలకులు ఇష్టారాజ్యంగా పన్నులు వేస్తుంటే ప్రత్యేక ప్రణాళిక చేపట్టి పాలకులకు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. గెరిల్లా పోరాటంతో వరంగల్ కోటను జయించిన వీరుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు.

## శ్రీజ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





దేవరకొండ, ఆగస్టు 18 (జనంసాక్షి): రెస్టారెంట్ లో మెరుగైన సేవలు అందించినప్పుడే అందరి మన్ననలు పొందవచ్చునని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు.సోమవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీజ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేని హోటల్ యజమాని శాలువాతో సత్కరించారు. రెస్టారెంట్‌కు వచ్చే వినియోగదారులను ఆకట్టుకునే విధంగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వినియోగదారులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్దేశించిన సరళమైన ధరలకే రెస్టారెంట్‌లో మంచి రుచికరమైన భోజనం బిర్యానీ అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు



కొండమల్లేపల్లి, ఆగస్టు 18 (జనంసాక్షి): ముత్యాలమ్మ బోనాలు తెలంగాణ రాష్ట్రంలో భక్తి శ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పండుగ. ముత్యాలమ్మ బోనాల పండుగలో భాగంగా మహిళలు తమ ఇంటిల్లిపాదికి ఆరోగ్యం సుఖసంతోషాలు కలగాలని ముత్యాలమ్మ తల్లికి నైవేద్యంగా బోనాలు సమర్పిస్తారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముత్యాలమ్మ తల్లి దేవాలయ ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ముత్యాలమ్మ తల్లిపై భక్తులు అపారమైన భక్తితో బోనాలు సమర్పిస్తారు. శ్రావణ మాస బోనాలలో భాగంగా కొండమల్లేపల్లి గ్రామంలో సోమవారం ప్రజలు మహిళలు పెద్దవిత్తన ముత్యాలమ్మ బోనాల పండగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముత్యాల మ్మ బోనాల కమిటీ ఆధ్వర్యంలో మహిళలు యువతులు యువకులు ప్రజలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో భారీ సంఖ్యలో మహిళామణులు ప్రత్యేకంగా అలంకరించుకుని బోనాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ గుడి వరకు భాజా భజంత్రీలు, డీజే, డప్పు చప్పుళ్లతో ముత్యాలమ్మ గుడి వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలు, నృత్యాలు చేసుకుంటూ ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి ముత్యాలమ్మ దేవాలయం వద్ద భక్తులతో కిటకిటలాడింది. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని గ్రామ దేవతను వేడుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## చండూరులో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

- బీజేపీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్
- ఆర్డీఓ కు వినతి పత్రం అందజేత



చండూరు, ఆగస్టు 18 (జనంసాక్షి) : చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని బీజేపీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బీజేపీ శ్రేణులతో కలిసి ఆయన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను సందర్శించి, పరిశీలించారు. అనంతరం వారు చండూరు ఆర్డీఓ శ్రీదేవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పందుల సత్యం గౌడ్ మాట్లాడుతూ చండూరు మున్సిపల్ పరిధిలో ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా గత రెండు సంవత్సరాల క్రితం అనేక మంది చిన్న, మధ్య తరగతి వ్యాపారస్తులు వీధిన పడ్డారని, వారికి పునరావాసం కల్పించేందుకు గాను అప్పటి ప్రభుత్వం చండూరు మున్సిపల్ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు ప్రారంభించిందని తెలిపారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పనులను అసంపూర్తిగా వదిలివేయడం శోచనీయమన్నారు. అలాగే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ నిర్మాణం జరుగుతున్న ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా బర్రెలు, గొర్రెలు, పందులు, కుక్కల కు ఆ ప్రాంతం ఆవాసంగా మారిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్ల తెరిచి అసంపూర్తిగా ఉన్నటువంటి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను కాంట్రాక్టర్ వెంటనే పునః ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పేర్ల గణేష్, జిల్లా నాయకులు సముద్రాల వెంకటేశం, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి సామ వెంకటరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఇరిగి ఆంజనేయులు, జిల్లా నాయకులు కళ్లెం సురేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, చేనగోని శేఖర్, పల్లగొని చంద్రమౌళి, పార్టీ కోశాధికారి మంచుకొండ సాగర్, దోటి కిరణ్ పార్టీ కార్యదర్శులు వీరమల్ల రామ్ శెట్టి, మర్రి నరేష్, బూత్ అధ్యక్షులు తోకల రవీందర్, చిట్టిపోల వెంకటేశం, బోయపల్లి కిరణ్, పున్న అరుణోదయ, దోటి నరేష్, నకిరికంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి



మిర్యాలగూడ, ఆగస్టు 18 (జనంసాక్షి): తెలంగాణ తొలి బహుజన చక్రవర్తి, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, దొరల అరాచకాలకు మొఘలాయుల దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు, బహుజనుల హక్కుల కోసం పోరాడిన ధీరుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375. జయంతిని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడ పట్టణంలో బీసీ బాలుర వసతి గృహంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మొఘలాయుల పై పోరాడిన యోధులు, మొట్టమొదటి బహుజన వీరులు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు పాపన్న గౌడ్ ఒక సామాన్య గౌడ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని, అతనికి ప్రజల కష్టనష్టాలు తెలుసన్నారు బాల్యంలో పశువులను కాస్తూ ఆనాటి సాంఘిక ఆర్థిక దౌర్జన్య రాజకీయ పరిస్థితులను గమనించేవాడన్నారు యుక్త వయసు వచ్చేనాటికి దౌర్జన్యాలను దోపిడి వర్గాలను అయితే ఆయనకు ఎలాంటి వారసత్వ పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వివరాలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య



మాడ్గులపల్లి ఆగస్టు 18 (జనంసాక్షి): గణేష్ నవరాత్రి ఉత్స వాలను పురస్కరిం చుకొని మండల పరిధిలో గణేష్ ఉత్సవాల నిర్వహించే నిర్వాహకులు పోలీస్‌పోర్టల్ (%https: //policeportal. tspolice. gov.in%)లో తమ పూర్తి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని మాడ్గుల పల్లి ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ముందస్తు సమాచారం అందించినట్లయితే మానిటరింగ్ చేసేం దుకు సులభ మవుతుందని ఆయన కోరారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా డిజేలకు ఎలాంటి అనుమతులు లేవని, నిబంధ నాలను అనుసరించి నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఆయన మండల ప్రజలకు సూచించారు. వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలకు కలక్కుం డా జరుపుకో వాలని ఎస్ఐ కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

# సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

- ఎండిపోతున్న పంటలు ఆందోళన చెందుతున్న రైతులు
- సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి



**వేములపల్లి ఆగస్టు 18 (జనంసాక్షి):** నాగార్జున సాగర్ జలాశయం పూర్తిగా నుండి యెహెూవా నుండి వస్తున్న వరద నీటితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్న అధికారులు నాగార్జునసాగర్ ఆయకట్టు కు సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలం చెందారని వేము లపల్లి సిపిఎం మండల కార్యదర్శి ,లిఫ్ట్ రైతులు సంఘం అధ్యక్షులు పాదూరు శశిధర్ రెడ్డి సోమవారం ఆయకట్టు పరిధిలో పెండిన పంటలను ఆయన ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు బోరుబవుల సహాయంతో ముందస్తుగా వేసిన వరి నాట్లకు మొదటి దశ యూరియా వేసే సమయం దాటిపోతుందన్నారు. రైతులు పోసిన నారు మళ్లు పెరిగి ముదిరిపోతున్న యాని దున్నిన దిక్కులు ఎండిపోతున్న సాగర్ నీళ్ళు సముద్రం పాలవుతున్న పాలకులు, అధికారులు కాలువలకు నీళ్ళు వదలకుండా పొలాలు ఎండబెట్టే పనులు చేస్తున్నారన్నారు..లిఫ్ట్ ఇరిగేషన్ లకు మేజర్ లకు తూములకు గత వారం రోజులు నుండి వర్షాలు పేరుతో నీళ్ళు విడుదల చేయకుండా ఉండడం వలన యూరియా వేసేందుకు వీలు లేక నార్లు ముదిరిపోతుం డటం చూసి ఆందోళన చెందుతున్నారన్నారు.వేలాది రూపాయలు పెట్టి నాట్ల కు సిద్ధమవుతున్న తరుణంలో నార్లు ముదిరిపోయి ఇబ్బంది పడుతున్నా పరి స్థితి ఉందన్నారు.ఈ నేపథ్యంలో అధికారుల సంప్రదిస్తే ఖమ్మం సూర్యాపేట జిల్లా రైతాంగానికి నీళ్ళు అవసరం లేదనీ సమాధానాలు చెబుతూ దాటవేత ధోరణి అవలంబిస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు .నల్లగొండ జిల్లా రైతులకు తడకమళ్ళ హాలియ వద్ద తలుపులు దింపి నీరిచ్చే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిస్తారని. ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యం విడనాడి రెండు రోజులలో అన్ని తూములు మేజర్ లకు లిఫ్ట్ ఇరిగేషన్ లకు నీరు ఇవ్వకపోతే రైతులతో కలిసి నల్లగొండ సీఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రైతులు బొమ్మగాని ఎల్లయ్య, వడ్డగాని సైదులు గౌడ్,పతాని శ్రీను,ఉయ్యాల ఎంకన్న,సోమయ్య, సైదులు తదితరులుపాల్గొన్నారు.

# నేడు రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

## శిక్షణ కార్యక్రమం



**మునగాల, ఆగష్టు 18 (జనంసాక్షి):** వ్యవసాయ శాఖలో ప్రతి మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు జరిగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా నేడు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పాత మామిడి తోటలను పునర్జీవ నం చేసే పద్ధతుల గూర్చి బోధించనున్నారని మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు సోమవారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆసక్తిగల రైతులు మునగాల, ఆకుపాముల, రేపాల రైతు వేదికలలో నేడు ఉదయం 10 గంటలకు జరిగే వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని వీక్షించాలని ఆయన కోరారు.

# జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీకి

## జన్మదిన శుభాకాంక్షలు



**భువనగిరి, ఆగష్టు 18 (జనంసాక్షి):** భువనగిరి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి గారి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీకి పూలమాలవేసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపి ఈసందర్భ ంగా మాట్లాడుతూ చిన్ననాటి నుండి క్రమ శిక్షణ కాంగ్రెస్ కార్యకర్తగా ఎన్ఎస్ యుఐలో పనిచేస్తూ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడిగా ఎన్నికై విద్యార్థు ల సమస్యల పట్ల యువకుల సమస్యల పట్ల గత టిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాడి అనేకమైన అక్రమ కేసులు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టినప్పటికీ కూడా అధర్య పడకుండా కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికలలో విజయం కోసం అహర్నిశలు కృషి చేసి చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో సహృదయంతో కలిసి మెలిసి ఉండే నాయకుడు అవేస్ చిస్తి గారు అని అన్నారు ఈ కార్యక్ర మంలో పోతున్న ప్రమోద్ కుమార్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తంగళ్ళపల్లి రవి కుమార్ పడిగెల ప్రదీప్ నర్సింహ మజార్ కొండల్ రెడ్డి కృష్ణారెడ్డి చిక్కుల వెం కటేష్ తోటకూరి వెంకటేష్. అజర్. రమేష్. ఇలయాజ్. కొల్లారి రాజు మంగ ప్రవీణ్ పిట్టల బాలరాజ్ సలావుద్దీన్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

- చదువు ద్వారానే సమాజంలో మార్పు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సమాజంలోని ప్రతి ఒక్కరు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్దార్ సర్వా యి పాపన్న 375వ జయంతి వేడుకలను నిర్వహించారు.ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆనాటి మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా ప్రజల లో పోరాట పటిమపై దశ, దిశ నిర్దేశం చేస్తూ వారికి న్యాయం చేసేందుకు కృషి చేశారని అన్నారు.సర్వాయి పాపన్న అట్టడుగు, బలహీనవర్గాల సంక్షే మానికి కృషి చేశారని, కోటలు కట్టించారని, సాగునీటి మీద పోరాటం చేశారని తెలిపారు.ప్రస్తుతం ప్రతి ఒక్కరూ సమస్యలపై దృష్టి పెట్టి సమాజ ంలో వెలుగు నింపాలని, ప్రజలలో ప్రేరణ తీసుకొచ్చి సమాజంలో మార్పులు తీసుకురావాలని , అందుకు చదువు ఒకటే పరిష్కారమని అన్నారు.చదువు ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, కొత్త తరానికి ఒక బలమైన జీవితాన్ని ఇవ్వడానికి కృషి చేయాలని కోరారు.వివిధ అభివృద్ధి పనులు, శాఖ ల వారి పనులు, విద్య ఆరోగ్యం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, సర్దార్ సర్వాయి పాపన్న చేసిన మంచి పనులను స్ఫూర్తిగా తీసుకుని పిల్లలకు చెప్పి వారిలో స్ఫూర్తి నింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, బీసీ సంక్షేమ అధికారి ఎల్.శ్రీనివాస్, షెడ్యూల్ కులాల సంక్షే మ అధికారి దయానంద రాణి, డిఆర్డిఏ పిడి వివి.అప్పారావు, పాల్గొన్నారు.

# బంజారా సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తీజ్

- సూర్యాపేటలో ఘనంగా తీజ్ వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** బంజారా సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన తీజ్ వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలోని 16వ వార్డు తిరుమలనగర్ బేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ ఆలయం వద్ద గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల కు ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ గతంలో పల్లెలు, తండాలు, గూడల్లో నిర్వహించే తీజ్ పండుగను బంజారాలు ఎక్కడ ఉంటే అక్కడ నిర్వహించాలని పట్టణాల్లో సైతం నిర్వహించడం జరుగుతుందన్నారు. కనుమరుగవుతున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలకు జీవం పోసేలా తొమ్మిది రోజుల పాటు యువతులు ఎంతో పవిత్రంగా తీజ్ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనం దంగా ఉందన్నారు. ఈ నెల 9న ప్రారంభమైన తీజ్ వేడుకలు సోమవారం 9వ రోజు బంజారా యువతులు, మహిళలు పెద్ద ఎత్తున గోధుమ బుట్టలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా ఆడుతూ పాడుతూ సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్దకు చేరుకొని నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లూనావత్ పాండు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ వీరన్న నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్, ట్రేజ్ ఉత్సవ కమి టీ కన్వీనర్ జాటోతు రాజేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ, ఉత్సవ కమిటీ సభ్యులు, బంజారా నాయకులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుల రిమాండ్



**బూర్గంపహాడ్ ఆగష్టు 18 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జి ల్లా హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలి ంచినట్లు ఇంచార్జి సిఐ నాగార్జున రెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి 11వ తేదీ న రాత్రి సుమారు 12 గంటలకు మోతె గ్రామంలో ఎస్.కె జావేద్ ఇంటి ముందర మృతుడు అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామానికి చెందిన కడియం సర్వేశ్వర రావు (32), బొమ్మనపల్లికి చెందిన నిందితుడు శివ ఇంటిదగ్గర గ్యాస్ సిలిండర్ చెప్పకుండా తెచ్చాడని కారణంతో నిందితులు టేకులపల్లి మండలానికి చెందిన బొమ్మనపల్లి గ్రామం కడియం సంతోష్, చర్లపల్లి శివకు గొడవ జరగగా గొడవలో నిందితులు ఇద్దరు కలిసి సిమెంటు డంబెల్ తో మృతిని తలపై కొట్టగా మృతుడు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ, 16వ తేదీన ఉదయం చనిపోయాడు. భద్రాచలం కు చెందిన మృతుని తల్లి కడియం రమణమ్మ (52) ఫిర్యాదు మేరకు పాల్వం చ ఇంచార్జ్ సిఐ నాగార్జున రెడ్డి కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## జయంతి ఉత్సవాలు



**పెనుబల్లి, ఆగస్ట్ 18(జనంసాక్షి):** శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా పెనుబల్లి మండలం పెనుబల్లి, వివిఎంబంజర్ గ్రామాల లో సోమ వారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను పెను బల్లి మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు, ఈ సందర్భంగా పెనుబల్లి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద పెనుబల్లి, వివిఎం బంజర్ గౌడ కమిటీ నాయకులు, భాద్యులు ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి భారీ పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, అదేవిధంగా వివిఎం బంజర్ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద వివిఎం బంజర్, పెనుబల్లి గ్రామ గౌడ కమిటీ నాయకులు, బాద్యులు ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ విగ్రహా నికి భారీ పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు మండల గౌడ సంఘం నాయ కులు, పలు సం ఘాల నాయకులు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం జరిగిన సభలో పలువురు వక్తలు బడుగులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చునని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొని యాడా రు, ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకులు, బాధ్యుల తోపాటు, పలు సంఘాల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత ఎస్సై విశ్వతేజ కి సన్మానం



**ఖమ్మం రూరల్,ఆగష్టు 18 (జనంసాక్షి):** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్నటువంటి విశ్వతేజ్ ఎన్నో కష్టమైనటువంటి కేసులను కూడా సీఐ రాజు సహకారంతో ఎంతో తెలివితో చాక చక్యంగా సాహసంతో సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం గుర్తించి ఉత్తమ ఎస్ఐగా అవార్డు బాహూకరించడం ఏదులాపురం మున్సిపాలిటీ గర్వకారణం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సై విశ్వతేజ్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రవి , పాలేరు నియోజకవర్గఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్.పి. చారీ , కళ్లెం శేషిరెడ్డి, వెంపటి వెంకన్న , నాగటి నరేష్ ,కేశిరెడ్డి సురేష్ రెడ్డి , రాకేష్ రెడ్డి,గుమిడల్లా దాస్ (గుదిమల్ల) తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **తహసిల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్**



**బూర్గంపహాడ్ ఆగష్టు 18 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గం పహాడ్ మండలంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసీల్దార్ కేఆర్ కే ప్రసాద్ తెలిపారు. గోదావరి వాగులు వంకలు కాలవలు పొంగే ప్రవహిస్తున్నాయని, ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాల ని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకి ఎవరూ రావద్దని, ఎవరైనా ప్రమాదంలో ఉంటే స్థానిక అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు 24 గం టలు అందుబాటులో ఉంటారని తెలిపారు. గోదావరి, చెరువులు, నీటి కుంటల వద్ద, ప్రజలు ఎవరు చేపలు పట్టేందుకు వెళ్ళవద్దని సూచనలు చేశారు. మండల ప్రజలు భారీ వర్షాల కారణంగా ఏ ఇబ్బందులు ఎదురైన అధికారులకు సమాచారం అందించాలని తాసిల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్ తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

- **హెల్త్ క్యాంపులు నిర్వహించాలి**
- **బిఆర్ఎస్ మండల కన్వీనర్, కో కన్వీనర్**



**భద్రాచలం ఆగష్టు 18 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్, కో కన్వీనర్ ఆకోజు సునిల్ కుమార్, రేపాక పూర్ణచంద్ర రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం పట్టణం మొత్తం వర్షపు నీరు కారణంగా, డ్రైనేజీ వ్యవస్థ పొంగి పొర్లటం ద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికా రులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి కాలనీలో జ్వర పీడితులు ఉన్నారని పట్ట ణంలోని అన్ని వార్డులలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా హెల్త్ క్యాంపులు నిర్వహించి, ప్రజారోగ్యం బాగు చేయాలన్నారు. వర్షాల కారణంగా అన్ని వార్డులలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకు పోయిందని, కాలవలలో వ్యర్థాలు పేరుకుపోయిన కారణంగా మురుగునీరు పోవడం లేదని, అన్ని వార్డులలో విస్తృతంగా పారిశుధ్య పనులు నిర్వహించాలని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కో కన్వీనర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## టేకులపల్లిలో రిమ్స్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభం



**టేకులపల్లి, ఆగష్టు 18 (జనంసాక్షి):** టేకులపల్లి మండల కేంద్రంలో రిమ్స్ మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్ ను సోమవారం తాళ్లూరి ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య, కొత్తగూడెం పట్టణానికి చెందిన సీనియర్ ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి డాక్టర్ రవిబాబు,రిమ్స్ హాస్పిటల్ డాక్టర్స్ డా నరేష్ బాబు,డా మౌనిక, డా శంషాద్ బేగం, హాస్పిటల్ ఎండీ వినోద్ రైనా,మౌలానాలు పాల్గొన్నారు. ఈ రిమ్స్ మల్టీస్పెషల్టిలో జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, పీడి యాట్రిక్స్, గైనకాలజీ సదుపాయాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఏజెన్సీ గిరిజన మండలంలో మల్టీ స్పెషాలిటీ వైద్యశాల ప్రారంభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ధరావత్ బాలాజీ, పూల్ సింగ్, రవి, నాగేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- **డిఎస్పి**
- **కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కోసం ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి.**
- **మండపాల వద్ద ఊరేగింపులో డి జే లు పూర్తిగా నిషేధం..**
- **మండపాల వద్ద అధిక శబ్దాలతో ప్రజలను ఇబ్బంది పెట్టకూడదు..**



**మణుగూరు, ఆగష్టు 18 (జనంసాక్షి):** గణేష్ ఉత్సవాలలో మట్టి ప్రతిమలను వాడి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని డి.ఎస్.పి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు... గణేష్ మండపాలు నిర్వహించే నిర్వాహకులు ముందుగా తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ https://policeportal.tspolice.gov.in/ నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కోసం మాత్రమేనని,ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని తెలిపారు.పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**గణేష్ ఉత్సవ కమిటీలు నియమ నిబంధనలు:**

గణేష్ మండపాల పూర్తి బాధ్యత నిర్వహకులదే. ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పని సరిగా ఏర్పాటు చేయాలి. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి. ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు ఇబ్బంది లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి. స్థలం కోసం యజమాని , సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాలి. ఉత్సవ కమిటీ. ఫోన్ నెంబర్లు, వివరాలను మండపంలో ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో శోభాయాత్ర సమయాల్లో డీజే లను ఏర్పాటు నిషేధం. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసు కోవాలి. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలం టీర్లను నియమించుకోవాలి. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచు కోవాలి. గణేష్ మండ పాల వద్ద మద్యం సేవించడం,పేకాట ఆడటం, అసభ్య కరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాట లు పూర్తిగా నిషేధం. మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. అనుమా నాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తు వులు, వ్యక్తులు కనిపించి నట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీ సులకు సమాచారం ఇవ్వాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదం తులను నమ్మకూడ దని, ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సం బంధిత పోలీసు అధికారులను లేదా 100 నంబర్ను సంప్రదించాలని సూచించారు.

## నాణ్యమైన సేవలు అందించాలి

- **మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**



**చౌటుప్పల్ ఆగష్టు 18 (జనంసాక్షి):** ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆధునిక చికిత్స లు అందించి మన్ననలు పొందాలని మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని విద్యానగర్ నూతన భవనంలో ఏర్పాటు చేసిన వాసవి మెటర్నిటీ హాస్పిటల్ ను వెన్ రెడ్డి రాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి మెటర్నిటీ ఆసుపత్రి ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తూ ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలతో ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకొచ్చిన డాక్టర్ ఉమా మహేశ్వరి దేవిని అభినందించారు. డాక్టర్ ఉమా మహేశ్వరి దేవి మాట్లాడుతూ అదునాతన సాంకేతికతతో, ఆధునిక యంత్ర పరికరాలతో మహిళలకు అన్ని విధాలుగా అత్యంత నాణ్యమైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా చౌటుప్పల్లో 5సంవత్సరముల నుంచి గైనకాలజిస్ట్ ప్రసూతి వైద్యురాలిగా మహిళలకు సేవలను అందిస్తున్నానన్నారు. సమగ్ర మహిళల ఆరోగ్య సేవలకు గాను సాధారణ తనిఖీల నుంచి ప్రత్యేక చికిత్సల వరకు విస్తృత శ్రేణి స్త్రీ జననేంద్రియ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసుపత్రిలోని అత్యాధునిక సౌకర్యాలు, నిపుణులైన వైద్య సిబ్బంది ప్రతి రోగికి ఆమె అవసరాలకు తగిన వ్యక్తిగతీకరించిన సంరక్షణ లభించేలా ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రజలకు ఎలాంటి సౌకర్యం లేకుండా ఆసుపత్రి బయటనే పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఈ మధ్యకాలంలో వాసవి ఫౌండేషన్ ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యేసు యాదవ్, చింతల సాయిలు, వైద్యులు పాండురంగం, శ్రీనివాస ప్రసాద్, వీరన్న, వెంకటేశం పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులను డాక్టర్ ఉమామహేశ్వరి దేవి - బాలసుబ్రమణ్యం దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** భారీ వర్షాలు కురుస్తున్న నేప ధ్యంలో శిధిలావ్యవస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను, ఇండ్లను గుర్తించి ఇండ్లను ఖాళీ చేపించాలని అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో, మున్సిపాలిటీలలో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు నిర్వహించాలని అన్నారు.నీటి ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబంధించి 26 దరఖాస్తులు, ఎంపిడిఓలకు 9, మున్సిపల్ కమిషనర్లకి 5, ఎంప్లాయిమెంట్ అధికారికి 5, మిగిలిన 17 దరఖాస్తులు ఇతర శాఖలకి సంబం ధించి వచ్చాయని, మొత్తం 62 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపిం చటం జరిగిందని, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని ఆదే శించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిపిఓ యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శ్రీనివాస్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ములకలపల్లి గ్రామంలో ఘనంగా బోనాలు



**గుర్రంపోడు ఆగష్టు 18 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ గుర్రంపోడు మండలం ములకలపల్లి గ్రామంలో బోనాల మహోత్సవం అంగరం గ వైభవంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. యాదవ కులస్తులు బోనాల మహోత్సవం సందర్భంగా, ముత్యాలమ్మ అమ్మవారికి మహిళలు ధూప దీప నైవేద్యం సమర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములకలపల్లి గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి కృప వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగాపండి, గ్రామస్తులు అందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి సుఖ సంతోషాలతో ఉండేలా దీవించమని అమ్మవారి వేడుకున్నారు, అమ్మవారు దీవెనలు మా గ్రామ ప్రజ లపై ఎల్లప్పుడూ ఉండాలని వారు అన్నారు .కార్యక్రమ ంలో గ్రామస్తులు యాదవ సంఘం నాయకులు, మహి ళలు యువకులు పాల్గొన్నారు.

# వైభవంగా దేవాలయ శంకుస్థాపన మహోత్సవం

- వేద మంత్రాలతో పూజలు నిర్వహించిన పండితులు
- శంకుస్థాపన మహోత్సవానికి హాజరైన మహిళలు భక్తులు

**పెన్ పహాడ్ ఆగస్టు 18 (జనంసాక్షి) :** మండల పరిధిలోని లింగాల గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర, భక్తాంజనేయ స్వామి పురాతన దేవాలయ రాతి కట్టడాన్ని దాతల సహకారంతో పునర్నిర్మాణం చేపట్టానికి సోమవారం ఆలయ శంకుస్థాపన మహోత్సవాన్ని ఆలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో వేద పండితులు ఇరువంటి వెంకటరమణ శర్మ, ఇరువంటి సత్యనారాయణ శర్మ చేతుల మీదుగా వేద మంత్రాలతో ఉదయం 11 గంటల 33 నిమిషాలకు ముహూర్తం నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తి భావంతో నవధాన్యాలను, విలువైన వస్తువులను అందించారు. పండితులు శివలింగానికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టగా విచ్చేసిన భక్తుల శివనామ స్మరణతో శంకు స్థాపన ప్రదేశం మార్మోగింది ఈ సందర్భంగా పురోహితులు సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం ఈ ప్రదేశంలో శివాలయం నిర్మిం చడం జరిగిందని మధ్యలో కొద్ది సంవత్సరాల క్రితం నాభి శిలా మహోత్సవ సందర్భంగా దాతల సహకారంతో చిన్న ఆలయాన్ని నిర్మిం చడం జరిగిందని తిరిగి ఇప్పుడు ఆలయాన్ని పెద్దదిగా నిర్మా ణం చేయడం కోసం దాతల సహకారంతో పునర్నిర్మా ణం చేపట్టడం జరిగిందని దీనికి దాతలు నగదు రూపేనా, వస్తు రూపేనా సహకరించి ఆలయ నిర్మాణానికి చేయూత ను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎం పీపీ గార్లపాటి సింగారెడ్డి, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న,సింగిల్ విండో డైరెక్టర్ గార్లపాటి స్వర్ణ,మాజీ మార్కెట్ డైరెక్టర్ దాచేపల్లి భరత్, మహిళలు,పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**కనగల్, ఆగస్టు 18 (జనంసాక్షి):** తెలంగాణ సాయిధ పోరాటయోధుడు, గోల్కొండ కోటను ఏలిన తొలిరాజు, మొగులాయిలను గడగడలాడించిన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని మండలంలోని దోరపల్లి, కనగల్ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**టేకులపల్లి, ఆగస్టు 18 (జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి గౌడ సంఘం నాయ కులు బుర్ర ధర్మయ్య గౌడ్, బొమ్మర్ల వరప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**దేవరకొండ, ఆగస్టు 18 (జనంసాక్షి):** దేవరకొండ పట్టణంలోని ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు.



ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామావత్ రవి మరియు అధ్యా పక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థు లకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే దృఢసంకల్పంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.సకాలంలో ప్రహరీ గోడ నిర్మాణం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, రంగారెడ్డి

**మాడ్గులపల్లి, ఆగస్టు 18 (జనంసాక్షి):** మిషన్ భగీరథ వరంగల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, క్వాలిటీ కంట్రోల్ కన్నెకంటి బ్రహ్మం బాబు- సంధ్యారాణి దంపతుల కుమార్తె వివాహం సోమవారం హైదరాబాద్ అంబర్ పేట్‌లోని విఆర్ సి కన్వెన్షన్, బ్యాంకాట్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలో మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, బ్రహ్మం బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ పోరెడ్డి కోటిరెడ్డి,ఆమనగల్లు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, మిర్యాలగూడ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పేరాల కృపాకర్ రావు, పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ బ్యూరో, (జనంసాక్షి):** విద్యార్థులు చదువుతో పాటు మొక్కలు నాటడం శ్రమదానం, పరిశుభ్రత వంటి సామాజిక కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్‌లో ఉన్న ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆమె విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని, అందరికీ మంచి పేరు తీసుకురా వాలని ఆకాంక్షించారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు చదువు ఒక్కటే మార్గం అని, ముందే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. చదువుతోపాటు, మొక్కలు నాటడం, శ్రమదానం చేయటం, పరిశుభ్రత కార్యక్రమాలు వంటివి విద్యార్థి దశ నుండి చేపట్టాలని, ఇలాంటి కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని అన్నారు. జిల్లాలో వనమహో త్సవం కింద పెద్ద ఎత్తున మొక్కలను నాటుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** స్పెషల్ ఇంటెన్సివ్ రిజన్ ఫ్రీ రివిజన్ కార్యక్ర మంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల జాబితా ప్రక్రియ గురించి, 1200 దాటిన పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు గురించి, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు గురించి, కొత్త బిఎల్‌ఓలు , బిఎల్‌ఓ సూపర్వైజర్స్ ఏర్పాటు చేయడం గురించి, జిల్లాలో కొత్తగా 27 పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు అవుతున్నందున దీనికి సంబంధించి వివరాలు గురించి చర్చించారు.ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బిఎల్‌ఏ లను ఏర్పాటు చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు.ఓటర్ దరఖాస్తు ఫారం పెండింగ్,బి ఎల్‌ఓల పనితీరు గురించి చర్చించారు. కొన్ని పోలింగ్ స్టేషన్లో ఓటర్లు చాలా దూరం నుండి వచ్చి ఓటు వేయడం జరుగుతుందని, దగ్గర పోలింగ్ స్టేషన్స్ కేటాయించాలని రాజకీయ నాయకులు సూచించారు. రాజకీయ పార్టీ ప్రతినిధుల కొత్త పోలింగ్ స్టేషన్లపై సలహాలు, సూచనలు స్వీకరించటం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు చకిలం రాజేశ్వరరావు, సవరాల సత్యనారాయణ, అబీద్, డేగల రమేష్, స్టాలిన్, ఎలక్షన్ సూపరిటెండెంట్ శ్రీనివాసరాజు, డిటి వేణు పాల్గొన్నారు.



## భ్రమరాంబ దేవి గొల్ల కేతమ్మ దేవి మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట

**గుర్రంపోడు ఆగస్టు 18 (జనంసాక్షి):** గత 16 సంవత్సరాలుగా నల్గొండ జిల్లాలో పండుగలు చేస్తున్న హైదరాబాద్ వాస్తవ్యులు శాగ అశోక్ స్వామి నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల తన సొంత నివాసంలో గత ఐదు రోజులుగా హోమాలు, మరియు భ్రమరాంబిక దేవి, గొల్ల కేతమ్మ దేవి, మల్లికార్జున స్వామి, మల్లన్న విగ్రహ ప్రతిష్ట, మరియు ఒగ్గు వారిచే మల్లన్న స్వామి కళ్యాణం, అగ్నిగుండాలు, ఘనంగా నిర్వహించారు, తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఈ ఆలయం దగ్గరికి వచ్చి దర్శనం చేసుకోవాలని ప్రతి శుక్రవారం కొలుపు చెప్పబడును అని ప్రజలంతా పాడిపంటలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో శాగాఅశోక్ స్వామి వారి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసినలతాసిల్దార్ ఎస్ వి నారాయణమూర్తి



**పెనుబల్లి, ఆగస్ట్18 (జనంసాక్షి):** పెనుబల్లి మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులకు పెనుబల్లి తహసీల్దార్ ఎస్‌వి నారాయణమూర్తి ప్రశంసా పత్రాలను అందజేశారు, ఎల్ ఎం షేక్ మహబూ అలీ, అసిస్టెంట్ ఎల్‌ఎం ఎస్ కే యాకూబ్ లు తమ విధులతో పాటు ప్రజలకు అవసరమైనప్పుడు రాత్రి పగలు తేడా లేకుండా విద్యుత్తు సరఫరా కు అంతరాయం లేకుండా సేవలందిస్తున్నందుకు గాను ఇరువురికి సోమవారం తన కార్యాలయంలో తాసిల్దార్ ఎస్‌వి నారాయణ మూర్తి ప్రశంసా పత్రాలను అందజేశారు,అధిక వర్షాలతో తరచు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతున్న సమయంలో ఫోన్ వచ్చిన వెంటనే స్పందించి మరా మత్తు లు చేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా పనిచేస్తు న్నారని వీరి సేవలకు గాను వీరిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసామని తాసిల్దార్ అన్నారు,ఈ కార్యక్రమంలోపెనుబల్లి విద్యు త్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ జి.రవితేజ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయి పాఠశాలల క్రీడలు

- ఎంఈవో



**బూర్గంపహాడ్ ఆగష్టు 18 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో 22, 23 తేదీల్లో అండర్-14, అండర్-17 విభాగాల్లో మండల స్థాయిలో పాఠశాలల క్రీడలు నిర్వహించడం జరుగుతుందని ఎంఈవో యదుసింహరాజు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి పాఠశాల క్రీడల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ 22న బాలికలు, 23న బాలురకు బూర్గంపహాడ్ బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఎంపిక చేసిన జట్టును పాల్వంచ జోనల్ స్థాయి పాఠశాలల క్రీడలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు యనమదల సుకన్యలు పాల్గొన్నారు.

## స్థలం ఆక్రమణ పై తహశీల్దార్ కు బీఆర్ఎస్, బీజేపీ వినతి

**బూర్గంపహాడ్ ఆగష్టు 18 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పశు వైద్యశాల ముందున్న స్థలం ఆక్రమణకు గురైందని సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించి పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులతో మాట్లాడి విషయం తెలుసుకున్న అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సారపాక పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, బీఆర్ఎస్ యువజన నాయకులు చల్లకోటి పూర్ణ, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, యూత్ నాయకులు సూదిపాక ఈశ్వర రావు, పంగి సురేష్, బీజేపీ నాయకులు బిజ్జం శ్రీనివాసరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, కోడెబోయిన రవి పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# బీఎస్ఎన్ఎల్ కేబుల్ దొంగలు అరెస్ట్



### రూ.2.75 లక్షల నగదు స్వాధీనం

### రూ.40 వేల విలువైన 270 మీటర్ల రేడియో ఫ్రీక్వెన్సీ కేబుల్ స్వాధీనం

### సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఎస్ఎన్ఎల్ ఫ్రిక్వెన్సి కేబుల్ దొంగల అరెస్ట్,కేసు వివరాలను జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు.జూన్ నెలలో నడిగూడెం, మునగాల పోలీస్ స్టేషన్ల పరిధిలో బిఎస్ఎన్ఎల్ టవర్లకు సంబంధించింది ఫ్రీక్వెన్సీ కేబులు దొంగతనానికి గురైనట్లు సంబంధిత బీఎస్ఎన్ఎల్ అధికారులు నడిగూడెం, మునగాల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.నడిగూడెం, మునగాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి మునగాల సీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు.దొంగిలించిన కేబుల్ ను కాల్చి అందులో ఉన్న రాగి తీసి అమ్మి డబ్బులు సంపాదిస్తూ జల్సాలు చేస్తున్నారని, దీనికి సంబంధించి నడిగూడెం మునగాల పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు.అలాగే సాంకేతికత ఆధారాలతో నిఘా ఉంచి, ఎవరైనా అనుమానాస్పదంగా బిఎస్ఎన్ఎల్ టవర్ల వద్ద, ట్రాన్స్ఫార్మర్ల వద్ద, కాలువగట్లపై కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరించినట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని, ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు.కేసు దర్యాప్తులో ఉందన్నారు.సోమవారం మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కు అందిన నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో కలసి ఆకుపాముల గ్రామం వెళ్ళి అక్కడ బిఎస్ఎన్ఎల్ టవర్ దగ్గర ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కారుతో ఉండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డి మండలం రాజాపూరం కు చేసిన మహంకాళి శ్రీనాథ్, బుడుపుల వంశీ కృష్ణ అని బాలాజీనగర్ నందు ఉంటున్నట్లు తెలిపారు.కోదాడకు చెందిన చలిగంటి శ్రావణ్ కుమార్ కలసి సుమారు 4 నెలల కాలంలో నిఘా లేనటువంటి టవర్స్ లో దొంగతనాలు చేసినట్లు తెలిపారు.దొంగతనం చేసిన కేబుల్ ల నుండి కాపర్ వైర్ ను తీసి జీడిమెట్ల, పటాన్ చెరువు ఏరియాలో ఫ్యాక్టరీ కి సంభందించిన గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి



వచ్చిన డబ్బులు పంచుకుని జల్సాలు చేసేవారని అన్నారు.ఈ విధంగా 9 దొంగతనాలకు సంబంధించి మొత్తం రూ.3.25 లక్షల విలువైన బిఎస్ఎన్ఎల్ టవర్ కేబుల్ ని దొంగిలించగా వారి వద్ద నుండి రూ. 2.75లక్షల నగదు, నడిగూడెం పోలీసు స్టేషన్ కి సంబంధించిన కేసు ప్రాపర్టీ 270 మీటర్ల కేబుల్, దొంగతనాలకు ఉపయోగించిన ఫోర్డ్ కారు, పరికరాలను నిందితుల నుండి స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు.కోదాడ పట్టణం బాలాజీనగర్ కు చెందిన శ్రావణ కుమార్ గతంలో బిఎస్ఎన్ఎల్ టవర్స్ నందు పని చేసిన అనుభవం ఉందని, ఇతనిపై గతంలో 4 దొంగతనం కేసులు ఉన్నాయన్నారు. ఏ1 శ్రీనాథ్, ఏ2 వంశీకృష్ణ ను రిమాండ్ కు తరలించడం జరుగుతుందన్నారు. ఈ కేసులో నిందితుల ఆచూకీ కనుగొనుటలో విశేష కృషి చేసిన మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిబ్బంది కొండలు, రామారావు లను అభినందిస్తూ వారికి రివార్డ్స్ అందించారు.దొంగతనాల నివారణలో ప్రజలు పోలీసు వారికి సహకరించాలని, అనుమానితుల సమాచారం అందించాలని కోరారు.అలవాటుగా నేరాలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మునగాల సీఐ రామకృష్ణ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న



**మిర్యాలగూడ, ఆగస్టు 18 (జనం సాక్షి) :** బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడని, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా పట్టణంలోని విగ్రహం వద్ద మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కోసం పోరాడిన యోధుడని,నిమ్న కులంలో పుట్టి గోల్కొండ కోటకు రాజు అయిన ఘనత మొట్టమొదట వారికే దక్కింది అని అన్నారు.. ఛత్రపతి శివాజీ లాగా మన తెలంగాణలో మొగలాయులకు ఎదురు తిరిగిన వీరుడు పాపన్న గౌడ్ అని,ఐనప్పటికీ చరిత్రలో వారికి అంతటి గుర్తింపు రాకపోవడం బాధాకరం అని అన్నారు..ఇలాంటి మహనీయుని ఘనతను భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిది అని,అలాంటి మహా వీరుడి జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉందన్నారు .ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పెద్ద శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చౌదరి వెంకన్న గౌడ్, గుండు శ్రీరాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్, కాకునూరి బసవయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్లు, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, గాదగోని మహేష్ గౌడ్, డాక్టర్ జాడి రాజు, అంతటి రాములు గౌడ్, ఐల వెంకన్న గౌడ్, బాసాని గిరి,, పోలగాని వెంకటేష్ గౌడ్, దుర్గమ్మ, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల సమస్యల పరిష్కారానికి సీఎం పర్యటనను వినియోగించుకోవాలి



**చంద్రుగొండ, ఆగస్టు 18 (జనం సాక్షి):**

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చంద్రుగొండ మండల సమస్యలను పరిష్కరించాలని, సీతారామ ప్రాజెక్టు కాలువలను చెరువులకు అనుసంధానం చేసి గోదావరి జలాలు మండల రైతులకు అందించాల్సిందిగా సిపిఎం డిమాండ్ చేసింది. సోమవారం జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సోమవారం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో విద్యా, వైద్య రంగాలు నిర్లక్ష్యానికి లోనవుతున్నాయని, గ్రామాల్లో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ముప్పై పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలని, ఇందిరమ్మ ఇళ్లను పేదలందరికీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు నిధుల కొరత వల్ల పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయని, తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు. పై అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లతామని తెలిపారు. ఈ సమావేశానికి వెంకటాచారి అధ్యక్షత వహించగా, సిపిఎం మండల కన్వీనర్ పెద్దిన్ని వేణు, కమిటీ సభ్యులు రాయి రాజా, మోహన్ రావు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, షేక్ నాగుల మీరా, శాఖ కార్యదర్శి చల్లపల్లి రాజా, తూర్పాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వర్ణరథం ప్రారంభం

### స్వర్ణరథం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బండారు దత్తాత్రేయ

**దేవరకొండ, ఆగస్టు 18 (జనం సాక్షి)**

దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో స్వర్ణరథం ప్రారంభోత్సవ కార్యక్రమంలో హర్యానా తాజా మాజీ గవర్నర్ దత్తాత్రేయ తో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ లు వాసవి మాత అమ్మవారిని వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం మాడ వీధుల చుట్టూ తిరిగేందుకు



ఏర్పాటు చేసిన స్వర్ణరథం అద్భుత శిలా కళా నైపుణ్యంతో అద్భుతంగా ఉందని అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు.అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





